# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 31-12-2024 సంపుటి : 06 సంచిక : 87 పేజీలు : 8 వెల : రూ 3-00


## విశాఖ సెంట్రల్ జైల్లో 66మందిపై బదిలీ వేటు

విశాఖపట్నర్ డిసెంబర్ 30, ఏపీలో విశాఖ సెంట్రల్ జైలు వివాదంలో 66 మందిపై బదిలీ వేటు పడింది. అధికారులు ఖైదీల ఎదుట తమను దుస్తులు విప్పించి చెక్ చేశారంటూ కుటుంబీకులతో కలిసి జైలు ఎదుట వార్డర్స్, హెడ్ వార్డర్స్ ఆందోళన చేసారు. ఈ ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. 37మంది వార్డర్లతో సహ పి మొత్తం 66మందిని బదిలీ చేశారు. తాము ఖైదీల ముందు దుస్తులు విప్పించామనడంలో నిజం లేదని జైలు అధికారులు వివరణ ఇచ్చారు.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం

స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము

ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ


సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A.L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787


# మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏపీ ప్రభుత్వం రూపకల్పన



అమరావతి డిసెంబర్ 30( విభారె), : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. వాఎఖః సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5. 18 నుంచి రూ. 4. 80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాగా.. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి.అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు.

## అల్లుఅర్జున్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి.. తీర్పు వాయిదా

హైదరాబాద్: డిసెంబర్ 30 )హీరో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. సంధ్య థియేటర్ ఘటన కేసులో సోమవారం బన్నీ బెయిల్ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఇవాళ కోర్టులో చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ దాకలు చేశారు. అనంతరం ఇరు వర్గాల న్యాయవాదులు కోర్టులో తమ వాదనలు వినిపించారు. అల్లుఅర్జున్ తరుపున లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినించాడు. ఇరువురి వాదనలు విన్న కోర్టు.. తీర్పు జనవరి 3కు వాయిదా వేసింది. ప్రస్తుతం అల్లుఅర్జున్, హైకోర్టు ఇచ్చిన నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే.

## చిరుధాన్యాలు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30--కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, వరిగలు, జొన్నలు, సజ్జ వంటి చిరుధాన్యాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు ప్రాంగణంలో చిరుధాన్యాల ఉత్పత్తులు, సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన కాయగూరలు, ఆకు కూరల స్టాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను సేవించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, వరిగలు, జొన్నలు, సజ్జ వంటి చిరుధాన్యాలు, సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన ఉ త్పత్తులు వినియోగించేలా రైతులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి విత్తనాలతో పండించిన బ్లాక్ రైస్, రెడ్ రైస్, చిట్టి ముత్యాలు, కొజ్జా పటాలియా, మైసూర్ మల్లిక తదితర దేశ వాలి విత్తనాలను ఆమె పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో రైతు బాల మద్దిలేటి పకృతి వ్యవసాయం ద్వారా పండించిన 10 రకాల దేశవాలి వెరైటీస్ ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే పాణ్యం మండలం నెరవాడ, ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామంలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయల ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ ఖర్చుతో సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాలు, సేంద్రియ ఆహార ఉత్పత్తులను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డీజీపీ



తిరుమల : ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు దంపతులు తిరుమలలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉ దయం బ్రేక్‌దర్శన్‌లో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు డీజీపీకి ఘన స్వాగతం పలికారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి డీజీపీ దంపతులకు శ్రీవారి ప్రసాదాన్ని, తీర్థ ప్రసాదాలను, స్వామివారి ఫొటోను అందజేశారు. డీజీపీ వెంట ఎస్పీ సుబ్బారాయుడు, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు ఉన్నారు.

**తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ :** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు అన్ని నిండిపోయి ఎంపీసీ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం ( వాజీతీలజీటజీతీబజీని) అవుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 78,414 మంది దర్శించుకోగా 26,100 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.45 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

## మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు మళ్లీ నోటీసులు..!



అమరావతి డిసెంబర్30( : మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని భార్య జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మరోసారి నోటీసులు జారీ చేశారు. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో గతంలో అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదట 185 మెట్రిక్ టన్నులు బియ్యం మాయం అయ్యాయంటూ అధికారులు 1.68కోట్ల జరిమానా విధించారు. ఆ తర్వాత మరిన్ని బియ్యం బస్తాలు మాయమైనట్లుగా తేల్చారు. మొత్తం గోడౌన్ నుంచి 378 టన్నులు కనిపించడం లేదని గుర్తించారు. ఈ క్రమంలో జరిమానా చెల్లించాలంటూ జయసుధకు జాయింట్ కలెక్టర్ తాజాగా నోటీసులు ఇచ్చారు. అదనంగా రూ. 167కోట్లు చెల్లించాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉ ండగా.. రేషన్ బియ్యం వ్యవహారంలో జయసుధ మచిలీపట్నం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఆమెకు కోర్టులో ఊరట లభించింది. విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. బియ్యం మాయం కేసులో పేర్ని జయసుధను ఏ1గా, ఏ2గా మేనేజర్ మానస తేజ్‌ను చేర్చారు. ఇప్పటికే మానస్ తేజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె కోర్టును ఆశ్రయించగా.. ముందస్తు బెయిల్ ఇచ్చింది. విచారణకు సహకరించాలని కోర్టు సూచించింది.

## వచ్చేనెల 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తా: ప్రశాంత్ కిశోర్

హైదరాబాద్ డిసెంబర్ 30 : బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీ ఎస్సీ) కంబైన్డ్ కాంపి టేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గత పది రోజులుగానిరుద్యో గు లు ఆందోళనలు చేస్తున్నారు. వీరిపై ఆదివారం పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి..లాఠీఛార్జిచేసిన విషయం తెలిసిందే. అభ్యర్థు లపై పోలీసుల చర్యలను జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఖండించారు. పేపర్ లీక్‌పై పోరాడుతున్న యువతపై పోలీసులు అనుసరించిన వైఖరి సరికాదని వ్యాఖ్యానించారు. పోలీసుల చర్యలకు నిరసనగా జనవరి 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అన్నారు

# ప్రజా వినతులను నాణ్యతతో పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30--ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చి ఫిర్యాదు దారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి స్వీకరించిన 18 దరఖాస్తులను పరిష్కరించాలని... ఇందులో మూడు దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, వీటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ సేవా సర్వీసులను కూడా క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కూడా అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణకు ముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కార్యకలాపాలకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ - ఆఫీస్ ద్వారా సిగ్నేచర్ లేకుండా వస్తున్నాయని, ఈ - ఫైలింగ్ విధానంపై పూర్తిస్థాయి అవగాహన పొంది ప్రతి ఫైలు ఈ-ఆఫీస్ ద్వారానే రావాలన్నారు. రోజువారీ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా ప్రతికూల వార్తకు సంబంధించిన రీజయిన్డెడర్ పంపాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా కింద ఈనెల 31 వ తారీఖునే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ముందుగానే నగదును డ్రా చేసుకొని సిద్ధంగా ఉ ంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెల మొత్తం పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. 14 మండలాలలోని 48 చెంచుగూడెంలలో ఆధార్ లేక అనేక సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోతున్నారని ఆధార్ లేని గిరిజనులకు నోటరీ లేకుండా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తాసిల్దారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అపార్ ఐడి జనరేషన్ కొరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.

# సంపాదకీయం

మంగళవారం 31-12-2024

## మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చ గొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది. టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్ఫ్రా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది. నది పెద్ద యూటర్న్ తీసుకొని అరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది. యార్లాంగ్ జాంబ్బో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది. రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, దుర్కునే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది. ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది.

# రాములమ్మకు కలిసి రాని కాలం

హైదరాబాద్, డిసెంబర్ 30-, (న్యూస్ పల్స్) రాజకీయాల్లో రాణించలేని నేతలకు మనకు కొదవలేదు. అయితే అలా వచ్చి ఇలా రాజకీయాల నుంచి "తెర"మరుగైన వారు అనేక మంది ఉన్నారు. వారిలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ఒకరు. సినీ రంగంలో ఒక వెలుగు వెలిగిన విజయశాంతి రాజకీయ రంగంలో మాత్రం పెద్దగా రాణించలేకపోయారు. కేవలం ఒకే ఒక్కసారి ఆమె పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. ఆమె యాటిట్యూడ్ కూడా ఇందుకు కారణమని అనుకోవాలి. విజయశాంతిని ఏ పార్టీ ఓన్ చేసుకోకపోవడానికి కారణం కూడా అదేనంటారు. కేవలం ఎన్నికల సమయంలోనే ఆమె కనిపించడం, తర్వాత ఇంటికే పరిమితమవ్వడం దశాబ్దాలుగా జరుగుతున్నదే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైనా పదవి వస్తుందని భావించినా విజయశాంతి గురించి పట్టించుకునే వారే పార్టీలో లేరన్నది వాస్తవం. విజయశాంతి దాదాపు అన్ని పార్టీలూ మారారు. తొలుత బీజేపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయశాంతి తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టారు. తల్లి తెలంగాణ పార్టీ పేరుతో ఆయన జనంలోకి వెళ్లారు. కానీ జనం ఆదరించలేదు. అయితే తెలంగాణ ప్రత్యేక ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో ఆ పార్టీని అప్పటి టీఆర్ఎస్ లో విలీనం చేశారు. కేసీఆర్ ఆమెను ఆదరించి దగ్గరకు తీశారు. మెదక్ ఎంపీని చేశారు. అయితే కేసీఆర్ తో సఖ్యతగా ఉండలేకపోయారు. అదే అక్కడే ఉండి ఉంటే పదేళ్ల పాటు ఏదో ఒక పదవి విజయశాంతిని వరించేది. కానీ తన యాటిట్యూడ్ మూలంగానే ఆమె పార్టీని వదిలి బయటకు వచ్చేశారు. తర్వాత మళ్లీ



కాంగ్రెస్ లో చేరారు. అక్కడ కూడా నిలకడగా ఉండలేదు. కనీసం గాంధీభవన్ కు రావడానికి కూడా విజయశాంతికి మనసొప్పలేదు. అయినా 2018 ఎన్నికల్లో విజయశాంతికి ప్రచార కమిటీ బాధ్యతలను అప్పగించారు. కానీ తర్వాత మళ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పార్టీ మారారు. తిరిగి బీజేపీ చెంతకు చేరారు. కొన్నాళ్లు బీజేపీలో కొనసాగిన విజయశాంతి తర్వాత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ను అధికారంలోకి రానివ్వకూడదంటూ ఆమె బాగానే తిరిగారు. అయితే మొత్తం మీద 2023 ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తనకు ఏదో ఒక అవకాశం వస్తుందని భావించినా ఇంత వరకూ ఆమెను పట్టించుకునే వారు లేరు.. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తూ నేనున్నానంటూ ఆమెచెబుతున్నా మెదక్ జిల్లా నేతలు కూడా విజయశాంతిని పట్టించుకోవడం లేదు. రాహుల్ గాంధీ వచ్చినా ఆమె కలవడానికి ఇష్టపడరు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరు. కానీ పదవి కావాలంటారు. అందుకు ఎవరు మాత్రం అంగీకరిస్తారు? విజయశాంతికి రానున్న కాలంలో ఏ పదవి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి తాను ఉన్న పార్టీ వచ్చినా, ఆమెకు రాజకీయంగా ఉపయోగం లేదు. నేతలు కూడా ఆమెవల్ల ఉపయోగమేంటన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. కాంగ్రెస్ లో ఇప్పటికే హేమాహేమీలు పదవుల కోసం వెయిటింగ్ లో ఉన్నారు. విజయశాంతికి మాత్రం ఎలాంటి పదవి దక్కే అవకాశం లేదన్నది మాత్రం తెలంగాణ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది.


# రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదు.. ఎమ్మెల్సీ కవిత ఫైర్




హైదరాబాద్, డిసెంబర్ 30-, రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా ప్రజలను చూసుకున్నారన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం? బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని.. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని.. తక్షణమే నిధులు విడుదల చేసి? వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిద్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమన్నారు. బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని.. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని హెచ్చరించారు.

## అర్చకులకు రూ.18 వేల గౌరవవేతనం..
## రేపటినుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ : కేజ్రీవాల్ ప్రకటన

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హనుమాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు అడ్డుపడొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నాను. దీన్ని అడ్డుకోవడం పాపం చేసినట్లే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.



## అన్నా యూనివర్సిటీ లైంగిక దాడి ఘటన..

### తమిళనాడు గవర్నర్‌తో నటుడు విజయ్ భేటీ




న్యూఢిల్లీ: అన్నా యూనివర్సిటీ లో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడు లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ పార్టీలు, సంఘాలు అన్నా యూనివర్సిటీ ముందు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఘటనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ తమిళగ వెట్రి కజగమ్ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి ని కలిశారు. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో లైంగిక దాడి ఘటనపై మాట్లాడేందుకే విజయ్ గవర్నర్‌ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే నటుడు విజయ్ ఈ లైంగిక దాడి ఘటనపై ఇప్పటికే స్పందించారు. అన్నా యూనివర్సిటీ ఘటన తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని, చాలా బాధించిందని నటుడు విజయ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారని, నిందితుడిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ ఘటనలో ఇంకా ఎవరి హస్తమున్నా తగిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశానని ఆయన తన పోస్టులో తెలిపారు.

## విమానయాన చరిత్రలో చీకటి నెలగా డిసెంబర్..

### ఏడు ప్రమాదాల్లో 240 మంది మృతి

2024 ముగింపుకు చేరింది. మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల' నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ఏడు ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి.

# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ



విశాఖపట్టణం, డిసెంబర్ 30, ప్రతి ఐదేళ్లకు ఒక సారి సార్వత్రిక ఎన్నికలు. ఈ ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెట్ అభ్యర్థులు గెలవడం, ఓడటం జరుగుతుంది. అయితే 2024 ఎన్నికలలో మాత్రం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలసి సీట్లను పంచుకుని అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. అంతా సమన్వయంతో పనిచేసి నూతన చరిత్రను లిఖించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో పూర్తిగా ఓడించారు. వార్ వన్ సైడ్ అన్న రీతిలో జిల్లాలోని ఉన్న పార్లమెంట్ స్థానంతో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాలను సైతం కూటమి గెలుచుకుని వైసీపీకి కూటమి పార్టీలు గట్టి షాక్ ఇచ్చాయి. రాజకీయంగా శ్రీకాకుళం జిల్లాను అవలోకనం చేసుకుంటే 2024 ఎన్నో మైలురాళ్లు గుర్తుండిపోతాయి. శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా శ్రీకాకుళం, పాతపట్నం, ఎచ్చెర్ల శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో తర్జనభర్జనలు చోటు చేసుకున్నాయి. అధికార వైసీపీ ముందుగానే తమ అభ్యర్థులను ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ మాత్రం చివరి వరకూ కొన్ని స్థానాలకి అభ్యర్థులను ప్రకటించకుండా టెన్షన్ పెట్టింది. జనసేన, బిజెపిలతో సీట్లు పంచాయతీ తేలేందుకు సమయం పట్టడంతో 3 పార్టీలలోని ఆశావహులు ఆందోళనకి గురయ్యారు. విడతల వారీగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అభ్యర్థులు ప్రకటించగా మొదటి, రెండవ జాబితాలలో పేర్లు లేని వారు టిక్కెట్ దక్కుతుందో లేదోనని టెన్షన్ కి గురయ్యారు. చివరి వరకూ ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చంద్రబాబు టిక్కెట్లు ప్రకటించిన తర్వాత కూడా దక్కని వారు నిరసనలకి దిగి వారి పేర్లు ఖరారు చేసుకునేందుకు కూడా యత్నించడం అయోమయానికి గురిచేసింది. ఎవరికి టిక్కెట్ ఖరారవుతుందోనని పార్టీ వర్గాలు, ప్రజలలో కూడా గందరగోళం నెలకొంది. చివరికి కొత్త వారికి అవకాశం ఇస్తూ సీనియర్లను సైతం చంద్రబాబు ప్రక్కన పెట్టిన తీరు ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నంతగా రాజకీయ నాటకాలు సాగాయి. అనూహ్య పరిణామాల మధ్య పలాస నుంచి గౌతు శిరీష, శ్రీకాకుళం నుంచి గొండు శంకర్, పాతపట్నం నుంచి మామిడి గోవిందరావుల పేర్లను తెదేపా అధిష్టానం ఖరారు చేసింది. ఎచ్చెర్ల కోసం అటు కళా ఇటు కలిశెట్టిలు పోటీపడగా సీట్ల పంపకాలలో అదికాస్తా బిజెపీకి కేటాయించడంతో తెలుగుతమ్ముళ్ళు షాక్ కి గురయ్యారు. ఇదే సందర్భంగా ఎచ్చెర్ల శాసనసభ టిక్కెట్ ఆశించిన కలిశెట్టి అప్పలనాయుడును విజయనగరం పార్లమెంట్ స్థానానికి కళా వెంకటరావును చీపురుపల్లి ఎమ్మెల్యే స్థానానికి ఎంపిక చేసి ప్రకటించడం కూడా చర్చణీయాంశమైంది. అలాగే ఎచ్చెర్ల శాసనసభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి ఎన్ ఈశ్వరరావు కి టిక్కెట్ ఇచ్చి బరిలో నిలిపారు. ఈ సీట్ల పంచాయతీ చివరి వరకూ సాగడం రాజకీయ వర్గాలలో తర్జనభర్జనలకి గురిచేసింది. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు అంతా ఉన్నత స్థాయి నుంచి దిగువ స్థాయి వరకూ సమన్వయ సమావేశాలు నిర్వహించాయి. అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని పార్టీ అధినేతలు అభ్యర్థులకు, నేతలకు దిశా నిర్దేశం చేశారు. అంతా కలసి పనిచేయడంతో కూటమి అభ్యర్థులు అంతా కూడా భారీ మెజార్టీలతో విజయం సాధించారు. శ్రీకాకుళం ఎంపిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకోగా కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి విజయదుందుభి మోగించి చరిత్ర సృష్టించారు. అలాగే పలాస నుంచి గౌతు శిరీష గెలిచి శివంగి అని నిరూపించుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ హ్యాట్రిక్ సాధించి తన సత్తాను మరోసారి చాటుకున్నారు. అలాగే నరసన్నపేట నుంచి బగ్గ రమణమూర్తి రెండవ సారి ఎమ్మెల్యే అయ్యారు. పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్లల నుంచి తొలిసారి బరిలోకిదిగిన మామిడి గోవిందరావు, గొండు శంకర్, ఎన్. ఈశ్వరరావులు భారీ మెజార్టీలతో గెలిచి రికార్డ్ నెలకొల్పారు. ఆమదాలవలస కోటలో కూన రవికుమార్ మరోసారి పాగా వేసారు. విజయనగరం పార్లమెంట్ స్థానం నుంచి శ్రీకాకుళం జిల్లాకి చెందిన టీడీపీ యువనేత కలిశెట్టి అప్పలనాయుడు భారీ విజయంతో గెలుపొంది చరిత్ర నమోదుచేశారు. ఊహించని విధంగా కూటమి అభ్యర్థులు అంతా భారీ స్థాయిలో మెజార్టీలు సాధించడం ద్వారా సంచలనం సృష్టించారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించిన కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర మంత్రి పదవి దక్కింది. టెక్కలి నుంచి మరోసారి గెలిచిన అచ్చెన్నాయుడుకి రాష్ట్ర మంత్రిగా అవకాశం లభించింది. ఒకే కుటుంబానికి చెందిన బాబాయ్ అబ్బాయ్ లకి అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోను మంత్రి పదవులు దక్కడం శుభపరిణామం. ఇక ఇచ్ఛాపురం నుంచి వరుసగా మూడవ సారి గెలిచి రికార్డ్ సృష్టించిన బెందాళం అశోక్ కి శాసనసభ విప్ పదవి దక్కింది. అంతేకాదు కూటమి పార్టీలో అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపునిస్తూ నామినేటెడ్ పదవులను కట్టబెట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్లుగా, డైరెక్టర్లుగా పనిచేసే నాయకులకి అవకాశం కల్పించారు. వైసీపీకి 2024లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఆవిర్భవించిన తర్వాత జిల్లాలో ఊహించని ఫలితాలను చవిచూసింది. 2014లో ఏజెన్సీ ప్రాంతాలలో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అప్పట్లో అధికారంలోకి రాకపోయినా ప్రతిపక్ష శాసనసభ్యులుగా పార్టీకి చెందిన నేతలు ఉండేవారు. 2019లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 8 స్థానాలలో వైకాపా శాసనసభ్యులు గెలవగా శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలను టీడీపీ అప్పుడు గెలుచుకుంది. ఈ ఏడాది ఎన్నికలలో మాత్రం వైసీపీ ఒక్కశాసనసభ స్థానంలో కూడా విజయం సాధించలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థులు ఒక్క చోట కూడా విజయం సాధించకపోవడం వారికి గొప్ప షాక్. కూటమి పార్టీ అభ్యర్థుల జోరు ముందు వైకాపా అభ్యర్థులు నిలవలేక ఓటమి చవిచూసారు. ఊహించని ఈ ఫలితాలు వైకాపా శ్రేణులతో పాటు రాజకీయ విశ్లేషకులను సైతంగ్భ్రాంతికి గురిచేశాయి.

## అందుబాటులోకి హై అలెర్ట్ అప్లికేషన్...

అనంతపురం, డిసెంబర్ 30,సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి " హై అలెర్ట్ అప్లికేషన్ ను అనంతపురం జిల్లా ఎస్పీ రూపొందించారు. అనంత జిల్లాలో ఎక్కడైనా చోరీలు, దోపిడీ, హత్య, చైన్ స్నాచింగు, కిడ్నాప్, తదితర ఏదైనా అత్యవసర పరిస్థితులలో అదుపు చేయడం కోసం సమాచారం ఈ యాప్ లో పంపితే చాలు. జిల్లాలోని ఉన్నతాధికారులు, సిబ్బందికి సమాచారం క్షణాల్లో చేరుతుంది. దీనిపై స్పందించి వెంటనే సిబ్బంది, అధికారులు శాంతి భద్రతల సమస్య తలెత్తిన ప్రాంతాలకు వెళ్లి పరిస్థితులను సద్దుమణిదేలా చేస్తారు. పోలీసు స్టేషన్ల పరిధుల పట్టింపు లేకుండా అందరూ ఏకకాలంలో అప్రమత్తమై జరిగిన ఘటనను సద్దుమణిగేలా చేస్తారు. అన్ని విభాగాల వారు ఒకేసారి సంసిద్ధులు అయ్యేలా హై అలర్ట్ అప్లికేషన్ రూపొందించారు. అత్యవసర పరిస్థితులు, కొన్ని కీలక సందర్భాలలో జిల్లా ఎస్పీ ఈ యాప్ లో ఒక క్లిక్ చేస్తే చాలు సిబ్బంది సెల్ ఫోన్లలో సైరన్ మోగుతూ ఆదేశాలు వెళ్తాయి. దీంతో జిల్లా పోలీసు సిబ్బంది ఏకకాలంలో అప్రమత్తమై సులువుగా సమస్యలను, కేసులను ఛేదించే అవకాశముంది. ఈ యాప్ ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో చాలా ఉపయోగపడుతోంది. అనంతపురం జిల్లాతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి తదితర మున్సిపాలిటీ పట్టణంలోని శివారు ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు కోసం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకించి డ్రోన్లను రంగంలోకి దింపారు. బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్స్ క్రియేట్ చేసి వారిని, గంజాయి సివించే వారిని, ఈవ్ టీజర్స్ ను డ్రోన్ల ద్వారా పసిగట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీసులు వెళ్లలేని పొదలలోకి, అటవీ ప్రాంతంలోకి డ్రోన్లు వెళ్లడం వల్ల ఆయా ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పూర్తిస్థాయిలో అడ్డుకట్టపడునుంది. 17 మంది పిల్లలకు విముక్తి... తల్లిదండ్రులకు అప్పగించి మైనర్లను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని అలాంటి మైనర్లకు పని చేసే చోటు నుండీ విముక్తి. పోలీసులు, లేబర్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగపు అధికారులు ఆపరేషన్ స్వేచ్ఛ ను ఈ ఏడాది 4 సార్లు నిర్వహించారు. వివిధ పరిశ్రమలు, దుకాణాలలో పని చేస్తున్న 17 మంది మైనర్లకు విముక్తి కల్పించి ఆయా తల్లిదండ్రులకు అప్పగించారు. 2023లో హత్యలు, హత్యాయత్నం, కిడ్నాప్ కేసులు 956 నమోదు కాగా, 2024లో 1051 కేసులు నమోదయ్యాయి. ప్రాపర్టీ క్రైం రికవరీ 51 శాతం కేసుల్లో పూర్తయింది. జిల్లాలో పోక్సో కేసులో ఈ ఏడాది 8 శాతం తగ్గాయి. లోక్ అదాలత్ లలో 10,933 చిన్న కేసులు పరిష్కారం కోసం యత్నించారు. 15 ఔఆఖూ కేసులలో 63 మంది అరెస్ట్ అయ్యారు. గ్యాబింగ్, పేకాట కేసులలో రూ. 1,98,37,629 స్వాధీనం చేసుకున్నారు. డయల్ 100/112 కు వచ్చిన కాల్స్ ద్వారా వేల కేసుల్లో ఘటనా స్థలానికి వెళ్లి చర్యలు తీసుకున్నారు. 10,501 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

# కల్తీ నెయ్యి విషయం మర్చిపోకముందే...

### తెరపైకి పరకామణి వ్యవహారం 200 కోట్ల స్కామ్..

తిరుమల, డిసెంబర్ 30, తిరుమల పరకామణిలో వందల కోట్ల దోపిడీ జరిగిందనే ఆరోపణలు.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. దీని వెనుక.. గత ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ చెబుతుండటమే.. కొత్త చర్చకు దారితీసింది. రవి కుమార్ అనే వ్యక్తి.. పరకామణిలో నుంచి డాలర్లను దొంగిలించాడని.. తద్వారా వందల కోట్లు కూడబెట్టాడని ఆరోపిస్తున్నారు. అతను కేసుల పాలవకుండా కొందరు పెద్దలు రక్షించారనేదే.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.. ఈ కేసు మొత్తం.. సీవీ రవికుమార్ అనే వ్యక్తి చుట్టే తిరుగుతోంది. అతను తిరుమల పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు.. అధికారికంగా పరకామణి కార్యకలాపాల్ని పర్యవేక్షించే ప్రతినిధిగానూ ఉన్నారు. ఏప్రిల్ 29 2023న.. ఎప్పటిలాగే పరకామణిలో స్వామివారి హుండీ కానుకల లెక్కింపునకు హాజరయ్యారు. ఈ క్రమంలో తిరుమలేశునికి కానుకగా వచ్చిన అమెరికన్ డాలర్లను రవి కుమార్ దొంగిలించారు. తనలో దాచుకొని డాలర్లను బయటకు తీసుకెళ్తుండగా టీటీడీ విజిలెన్స్ ఏవీఎస్ఓ సతీష్ కుమార్‌కు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అతని దగ్గర్నుంచి.. 72 వేల విలువైన అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రవికుమార్‌పై.. ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా.. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తర్వాత విచారణలో భాగంగా రవి కుమార్ దగ్గర్నుంచి దొంగిలించిన కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 2023 మే 30వ తేదీని.. అతనిపై ఛార్జ్ షీట్ కూడా ఫైల్ చేశారు. ఇక్కడిదాకా అంతా బాగానే ఉంది. ఇక్కడే.. కథ మరో మలుపు తీసుకుంది. రవికుమార్ విచారణ తర్వాత.. కొందరు పెద్దలు సీన్‌లోకి ఎంటరయ్యారనే చర్చ నడుస్తోంది. రవి కుమార్ నిరంతరం స్వామి వారి పరకామణి లెక్కింపునకు వెళ్లే వాడని, పెద్దజియ్యర్ మఠం ఉద్యోగి కాబట్టి.. అతనికి పెద్దగా తనిఖీలు ఉండకపోవడంతో.. భారీ మొత్తంలో చోరీకి పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి. అలా తిరుమల వేంకటేశునికి కానుకల రూపంలో అందిన కరెన్సీని దొంగిలించి.. దాని ద్వారా తిరుపతి, చెన్నై, బెంగళూరు, మహాబలిపురం, మైసూరులో.. వందల కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టాడని సమాచారం. ఈ వ్యవహారం బయటకొస్తే.. తిరుమల పెద్ద జియ్యర్ మఠానికి చెడ్డపేరు వస్తుందని.. ఈ విషయం బయటకు రాకుండా చేశారనే ప్రచారం జరుగుతోంది. కానీ.. అసలు విషయం వేరే ఉంది. రవికుమార్ ఆస్తులపై కన్నేసిన కొందరు బడా బాబులు.. అతని ఆస్తుల్ని బలవంతంగా అమ్మించి.. క్యాష్ చేసుకున్నారనే ఆరోపణలున్నాయ్. కొన్ని కొసరు ఆస్తుల్ని మాత్రం స్వామి వారి పేరుతో రాయించారని అంటున్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ కొన్ని కీలక విషయాల్ని ప్రస్తావించారు. తిరుపతి, చెన్నైలో తమ పేరిట ఉన్న కోట్లు విలువైన ఆస్తుల్ని.. రవి కుమార్, అతని భార్య.. 2023 మే 19వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానానికి రాసిచ్చేశారు. శ్రీనివాసుడి మీద ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలతోనే తమ ఆస్తుల్ని రాసిచ్చేస్తున్నట్లుగా.. రవికుమార్ దంపతులు రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ ఎపిసోడ్ తర్వాత.. సెప్టెంబర్‌లో పరకామణిలో కరెన్సీ దొంగతనం కేసుకు సంబంధించి.. లోకాయుక్తలో రాజీకొచ్చారు. చోరీ కేసులో రాజీ పడటం ఏమిటనేదే.. అర్థంకాని విషయం. 2023 ఏప్రిల్ చివర్లో కేసు నమోదైతే.. సరిగ్గా నాలుగు నెలలకు లోకాయుక్తలో రాజీ పడటమేంటి? అనేదే అసలు డౌట్? ఈ నాలుగు నెలల గ్యాప్‌లోనే.. అప్పటి టీటీడీ పెద్దలు, కొందరు ఉన్నతాధికారులు పెద్ద వ్యవహారాన్నే నడిపారనే చర్చ ఉంది. ఈ కేసులో.. వందల కోట్లు చేతులు మారటం వల్లే.. టీటీడీ పెద్దలు, పోలీసు ఉన్నతాధికారులు సహకరించి ఉంటారనే ప్రచారం కూడా నడుస్తోంది. ఇక.. విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ ఫిర్యాదుదారు ఏవీఎస్ఓ సతీశ్ కుమార్, నిందితుడు రవికుమార్ రాజీకి వచ్చారని.. తద్వారా కేసు మూసివేస్తున్నట్లుగా ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. పరకామణి వ్యవహారం సున్నితమైన అంశం కావడం, పైగా.. పెద్ద జియ్యంగార్ మఠానికి సంబంధించిన ఉద్యోగి ఇందులో ఇన్వాల్వ్ అయి ఉండటం వల్లే.. లోకాయుక్తలో ఇద్దరి మధ్య రాజీ కుదిరిందని విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చారు. ఇదే విజిలెన్స్ రిపోర్టులో.. మరో విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పోలీసుల నుంచి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి వల్లే.. లోకాయుక్తలో.. ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ రాజీకి ఒప్పుకున్నారనే విషయాన్ని రిపోర్టులో తెలియజేశారు. అయితే.. పోలీసులు ఎందుకు ఇంతలా ఒత్తిడి చేశారనేది కూడా ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. అసలు.. ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు.. పోలీసులు ఇంతలా ఒత్తిడి తెచ్చారనేది సస్పెన్స్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనమండలిలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. దాంతో.. దేవాదాయశాఖ మంత్రి మాట్లాడుతూ.. పరకామణి ఇష్యూలో వంద కోట్లకు పైగా చేతులు మారాయన్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్ ప్రకారం.. పోలీసుల ఒత్తిడి వల్లే లోకాయుక్తలో రాజీ పడాల్సి వచ్చిందంటున్నారు. అంతేకాదు.. పరకామణిలో చోరీ కేసులో.. పోలీసులు బలహీనమైన సెక్షన్లు పెట్టారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయ్యేవలం.. నిందితుడు రవికుమార్‌ని తప్పించేందుకే.. ప్రీ ప్లాన్డ్‌గా ఇలా చేశారనే ప్రచారం కూడా ఉంది. అందువల్ల.. ఈ వ్యహారంపై హైకోర్ట్ జడ్జితో విచారణ జరిపించి.. లబ్ధి పొందిన వాళ్లందరినీ జైలుకు పంపాలని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇక పోలీసుల ఒత్తిడి మేరకే.. లోకాయుక్తలో రాజీకి ఒప్పుకున్నామని విజిలెన్స్ ఇచ్చిన రిపోర్టే.. పరకామణి వ్యవహారంలో లబ్ధి పొందిన వారి మెడకు చుట్టుకుంటుందనే చర్చ జరుగుతోంది. తిరుమల పరకామణిలో 72 వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు దొంగిలించి.. రవికుమార్ పట్టుబడ్డాడు. కానీ.. ఈ కేసు కేవలం ఆ 72 వేలకు సంబంధించింది మాత్రమే కాదు. దీని వెనుక.. వందల కోట్ల వ్యవహారం దాగుంది. అందుకోసమే.. ఈ రవికుమార్ కేసు ఎపిసోడ్‌పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయ్. జియ్యర్ మఠానికి చెందిన ఉద్యోగిగా ఉన్న రవికుమార్.. కొన్నేళ్లుగా పరకామణిలో నుంచి డాలర్లు దొంగిలిస్తున్నాడనే విషయం క్లియర్‌గా అర్థమవుతోంది. అతనికి మిగతా వాళ్లలా తనిఖీలు ఉండకపోవడం.. అతనికి కలిసొచ్చింది. పైగా.. డాలర్లని చాలా తెలివిగా కొట్టేసేవాడు. ఆపరేషన్ ద్వారా తన కడుపుకే కోత పెట్టించుకొని.. అందులో విదేశీ కరెన్సీ తరలించారనే ప్రచారం కూడా ఉంది. అలా.. డాలర్లను మార్చి.. కోట్ల రూపాయలు వెనకేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ సందేహం తలెత్తుతున్న మరో పాయింట్ ఏమిటంటే.. కేవలం 72 వేల విలువైన అమెరికన్ డాలర్ల కోసమైతే.. అతను తన ఆస్తుల్ని టీటీడీకి రాసి ఇవ్వడు. కేసును ఎదుర్కొంటాడు. నెల రోజుల్లో బెయిల్ కూడా వచ్చేస్తుంది. అయినా.. కోట్లు విలువైన ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చేశాడంటే.. కచ్చితంగా లోపాయికారిగా కొందరు పెద్దలకు డబ్బులు, ఆస్తులు ముట్టజెప్పాడనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రవికుమార్, అతని భార్య రమ్య పేరుపై తిరుపతి పరిధిలో ఉన్న ఐదు ఆస్తుల్ని, చెన్నైలోని రెండు ఆస్తుల్ని టీటీడీకి రాయించేశారు కొందరు పెద్దలు. తిరుపతిలోని మంగళం సమీపంలో ఉన్న పసుపర్తి పనోరమ అపార్ట్‌మెంట్‌లోని 13 ఫ్లాట్స్, పీకే లే అవుట్‌లోని అశోక్ అపార్ట్‌మెంటులో ఓ ఫ్లాట్ టీటీడీకి రిజిస్టర్ చేయించేశారు. ఒకే అపార్ట్‌మెంట్‌లో 14 ఫ్లాట్‌లో కొన్నాడంటే.. రవికుమార్ ఏ స్థాయిలో పరకామణి నుంచి విదేశీ కరెన్సీ నొక్కేశాడో అర్థం చేసుకోవచ్చు. పరకామణిలో చోరీకి పాల్పడిన వ్యక్తికి సంబంధించిన ఆస్తుల్ని.. టీటీడీకి రాయించేశాం కాబట్టి.. అతని మీద కేసులవీ వద్దని.. లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. అసలు.. ఓ నిందితుడు విరాళం ఇస్తే అప్పటి టీటీడీ పెద్దలు ఎలా తీసుకున్నారు? శ్రీనివాసుడి పరకామణిలో కొట్టేసిన విదేశీ కరెన్సీతో సంపాదించిన కోట్లు విలువ చేసే ఆస్తుల్ని.. మళ్లీ శ్రీవారికే విరాళం ఇవ్వడమేంటి? ఇవన్నీ కాదు.. పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్ స్థాయి ఉద్యోగి.. 40 కోట్లు విలువ చేసే ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చాడంటే.. అతనెలా సంపాదించి ఉంటాడు? ఈ విధంగా వచ్చే విరాళాల్ని ఎవరైనా ఒప్పుకుంటారా? అసలు.. టీటీడీ విజిలెన్స్ అధికారులపై పోలీసులు ఎందుకు ఒత్తిడి తీసుకొచ్చారు? ఈ మొత్తం వ్యవహారాన్ని వెనకుండి నడిపించిందెవరు? ఇప్పుడు ఇవే ప్రశ్నలు.. అన్ని వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయ్. పైగా.. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే.. కేవలం కొన్ని ఆస్తుల్ని విరాళంగా ఇప్పించేసి.. రవికుమార్‌కు చెందిన మిగతా ఆస్తుల్ని.. కొందరు పెద్దలు కాజేశారనే ప్రచారం కూడా సాగుతోంది. రవి కుమార్ కేసుని.. లోకాయుక్త ద్వారా రాజీ చేయించడంలో.. అప్పటి టీటీడీ పాలకమండలి పెద్దలతో పాటు టీటీడీ ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు అధికారులు కీలకంగా వ్యవహరించారనే ప్రచారం కూడా ఉంది. ఒకవేళ అదే నిజమైతే.. వాళ్లంతా ఏ మేరకు లబ్ధి పొందారనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కేవలం 72 వేల విలువైన డాలర్లు చోరీ చేసిన కేసులో పట్టుబడినంత మాత్రాన.. కోట్లు విలువ చేసే ఎందుకు రాసిచ్చాడనేదే మేజర్ డౌట్. అయినా.. ఓ దొంగతనం కేసులో నష్టపరిహారం కట్టించడమేంటి? అలా ఎందుకు చేయాల్సి వచ్చింది? అసలు.. పోలీసులు కూడా బలహీనమైన సెక్షన్లు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనేది కూడా మరో అనుమానం. మైసూరు, బెంగళూరులో ఉన్న ఆస్తుల్ని కూడా రవి కుమార్ అమ్మేశాడనే ప్రచారం జరుగుతోంది. అనేదే.. ఇప్పుడు ప్రధానమైన చర్చ. అయితే.. రవి కుమార్‌కు చెందిన వందల కోట్ల ఆస్తుల్ని.. కొందరు పెద్దలు కాజేశారని.. దానిపై విచారణ జరపాలనే డిమాండ్లు వస్తున్నాయ్.

## న్యాయం కోసం వంశధార బాధితులు ఎదురుచూపులు

శ్రీకాకుళం, డిసెంబర్ 30, ఇళ్లు కూల్చినట్లయితే పెద్ద పండుగ చేసుకోలేం. పండుగ అయిన తరువాత స్వచ్ఛందంగా మేము వెళ్లిపోతాం అన్న హృదయవిచారకరమైన మాటలు నిర్వాసితులవి. అయినా అప్పటి ప్రభుత్వం నిర్వాసితులపై కనికరం చూపలేదు. సమస్యలు పరిష్కారం కాకుండానే బలవంతంగా ఇళ్లను కూల్చేశారు. దీంతో నిర్వాసితులు చెట్టుకొకరు... పుట్టకొకరు మాదిరిగా వేర్వేరు ప్రాంతాల్లో నిర్వాసితులకు అందజేసిన పునరావాస కాలనీలకు వెళ్లిపోయారు. కానీ నిర్వాసితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా పరిష్కారం కాని సమస్యలు అలానే ఉండిపోయాయివంశధార జలాశయం నిర్మాణ మూలంగా ప్రధానంగా హిరమండలం మండలంలో మార్కెట్ వ్యవస్థ పూర్తిగా పతనం అయ్యింది. వ్యాపారస్తులకు వ్యాపారాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. మండలానికి పంచరత్న గ్రామాలు వేరే ప్రాంతాలకు తరలివెళ్లిపోవటంతో చిరువ్యాపారస్తులతోపాటు వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయి. రానున్న రోజుల్లో వంశధార జలాశయం ప్రాంత పరిధిలో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దినట్లయితే వ్యాపారాలు తిరిగి జీవితాలు బాగుంటాయని వ్యాపారస్తులు ఆశలు పడుతున్నారువంశధార జలాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఐటి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందించారు. నిర్వాసితులకు తప్పకుండా మేలు జరిగేలా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. నిర్వాసితులకు తప్పకుండా మేలు జరుగుతుందని ఆశపడ్డారు. సర్వం అర్పించిన నిర్వాసితుల సమస్యలు చాలా ఉన్నాయి. యువతకు అందాల్సిన యూత్ ప్యాకేజితో పలువురు నిర్వాసితులకు 5 సెంట్ల పునరావాస స్థలం కల్పించాల్సి ఉండగా రెండున్నర సెంట్లు మాత్రమే ఇచ్చారు. నిర్వాసిత గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలు, శ్మశాన వాటికలు, రహదారులు, మురుగు కాలవల నిర్మాణాలు చేపట్టలేదు. గత ప్రభుత్వ హయాంలో పునరావాస కాలనీల్లో అభివృద్ధి జాడ కనిపించలేదు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో నెరవేరుతుందని ఆశలు ఉన్నాయి. నిర్వాసితులకు చాలా అన్యాయం జరిగింది. యూత్ ప్యాకేజితోపాటు పునరావాస స్థలం కేటాయింపులో కూడా కొంత మంది యువతకు ప్యాకేజి అందజేశారు. 18 సంవత్స రాలు నిండిన యువతకే యూత్ ప్యాకేజి ఇవ్వటం దారుణం. కొంత మంది యువత రెండు, మూడు నెలలు తక్కువగా ఉన్న యువతకు ప్యాకేజి అందచేయలేదు. నిర్వాసిత గ్రామాలు తొలగించిన సమయం వరకు ఉన్న యువతకు ప్యాకేజి అందివ్వలేదు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లాం. కానీ సమస్య పరిష్కారం కాలేదు. నిర్వాసితులకు కేటాయించిన పునరావాస కాలనీల్లో పూర్తి మౌలిక సదుపాయాలు లేవు. రహదారులు, డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు లేవు. దేవాలయాల నిర్మాణాలు జరగలేదు. పునరావాస కాలనీలో పూర్తి మౌలిక అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సదుపాయాలపై సారించాలి. నిర్వాసితులు కోలుకోలేని దెబ్బ తీశారు. ఏళ్లు గడుస్తున్నాయి కానీ సమస్య మాత్రం తీరడం లేదని వాపోతున్నారు నిర్వాసితులు. పరిష్కారం అవుతుందని నాయకులు చుట్టూ తిరిగామని ఈ ప్రభుత్వంలో నాయకులు చుట్టూ తిరుగుతున్నామని అంటున్నారు. ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను చూస్తే సమస్య తీరిపోతుందని అనుకున్నా నేటికీ కార్యరూపం దాల్చలేదని అంటున్నారు. ఎన్నికలైన తర్వాత నేతల వద్దకు వెళ్తే ఇదిగో అదిగో అంటున్నారని చెబుతున్నారు. సమస్యలు మాత్రం తీర్చే నాయకుడే కరువయ్యారంటున్నారు. పూర్తి స్థాయిలో నగదు పరిహారం కూడా అందలేదని నరకయాత్ర అనుభవిస్తున్నామంటున్నారు.

# మద్దిలేటి స్వామి హుండీ లెక్కింపు

## ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారిఎం.రామాంజనేయులు



విభారే న్యూస్ :. డిసెంబర్ 30 కర్నూల్ ప్రతినిధి మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు తేది: 30-12-2024 న నిర్వహించబడినది హుండీ లెక్కింపు ద్వారా 32 రోజులకురూ. 22,01,804/- నగదు 17 గ్రాముల 50 మిల్లి గ్రాములు బంగారు, 800 గ్రాముల 250మిల్లి గ్రాములు వెండి వచ్చినట్టు ఆలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా 32 రోజులకురూ. 3,39,551/- నగదు వచ్చినవి. మొత్తంగా శ్రీ స్వామివారి ఉ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా 32 రోజులకురూ. 25,41,355/- నగదు 17 గ్రాముల 50 మిల్లి గ్రాములు బంగారు, 800 గ్రాముల 250మిల్లి గ్రాములు వెండి వచ్చినట్టు ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు తెలిపారు

# అన్న క్యాంటీన్ పరిశీలన




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-- పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. క్యాంటీన్ ధరల పట్టిక, తాగునీరు, మరుగుదోడ్లు తదితర వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అన్న క్యాంటీన్లను పరిశుభ్రంగా ఉంచా లని సూచించారు. శానిటేషన్ సూపరైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి కమిషనర్ వెంట ఉన్నారు .

# అర్జిదారులకు అన్నం వడ్డించిన జిల్లా కలెక్టర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30 రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జిదారులకు ఏర్పాటుచేసిన 75వ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజకుమారి గనియ ప్రారంభించి అర్జీ దారులకు వడ్డించారు . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 2023 మే 1 నుండి ప్రతి సోమవారం ఏర్పాటు చేసే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నందు అర్జీదారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన 75 వ ఆహార పంపిణీ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి గనియ ముఖ్య అతిథిగా విచ్చేసి 350 మంది అర్జీదారులకు స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేసి వారితో పాటు కూర్చుని భోంచేసారని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ రాజకుమారి గనియ మాట్లాడుతూ జిల్లాలో సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి విచ్చేసే అర్జుదారులకు చాలా కాలంగా రెడ్ క్రాస్ వారు ఆహారం పంపిణీ చేస్తున్నారని, గత రెండు నెలల నుండి వీరికి ఓంకార క్షేత్రం కాశిరెడ్డి నాయన ఆశ్రమం వారు కూడా సహకరిస్తున్నారని, ఆహార పంపిణీ కార్యక్రమంలో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. నాణ్యతతో కూడిన భోజనము చాలా చక్కగా నిర్వహిస్తున్నారని రెడ్ క్రాస్ వారిని, ఓంకార క్షేత్రం కాశిరెడ్డి నాయన వారి సేవలను కొనియాడారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ గత నాలుగైదు వారాలుగా ఓంకార క్షేత్రం కాశిరెడ్డి నాయన ఆశ్రమం వారి సహకారంతో ఎక్కువ మంది అర్జీదారులకు ఎంతో విలువైన 7, 8 రకాల ఆహారాన్ని పంపిణీ చేయడం జరరుగుతుందని, 75వ సారి అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి, డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య డీఈవో జనార్దన్ రెడ్డి, డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతామణి, రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరి....

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30-- ద్విచక్ర వాహనం నడిపే వారు తప్ప కుండా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలోని ఆళ్లగడ్డ,నంద్యాల,ఆత్మకూరు,డోన్ సబ్ డివిజన్ లలో పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు . నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ ర్యాలీ టేక్కె మార్కెట్ యార్డ్ నుండి సాయిబాబా నగర్,గవర్నమెంట్ హాస్పిటల్ ,పద్మావతి నగర్, మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, ఆర్టీసీ బస్టాండ్ ,శ్రీనివాస సెంటర్ ,గాంధీ చౌక్ మీదుగా తిరిగి టెక్కె మార్కెట్ యార్డ్ కు బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగి నప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు అనే సంకల్పాన్ని ప్రతిఒక్కరు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదు అని అలా చేసిన వారికి నంద్యాల పోలీసులు గట్టిగాపనిచేసి జరిమాన విదించి వారితో ఆ జరిమాన మొత్తాన్ని వసూలు చేయడం కూడా జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూట్రాఫిక్ నిబందనలుపాటించిసురక్షితంగా గమ్యాలనుచేరుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ . యుగంధర్ బాబు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పించుకుని తిరుగుతున్న దొంగ అరెస్టు

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 30--2016 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లా మరియు గుంటూరు జిల్లా పోలీస్ పరిధిలలో దొంగతనాలు దోపిడీలు గ్యాంగ్ రేప్ లకు పాల్పడుతూ పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న గడివేముల మండలం కరిమద్దెల గ్రామమునకు చెందిన చెంచు దాసరి సుంకన్న ను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్‌రాణాపేర్కొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ . ఈశ్వరయ్య ,సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ , ఎస్సై ఎస్ .గంగయ్య యాదవ్ మరియు సిబ్బంది .చంద్ర శేఖర్, ఇబ్రాహిం,యేసుదాసు పీసీఎస్ గంగారం, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగరాజు మాలిక్ బాష, ఇస్మాయిల్ అతనిని నంద్యాల జిల్లా, నంద్యాల మండలము, ఆటో నగర్ వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 3 తులముల బంగారు నల్ల పూసల దండ, ఒక జత కమ్మలు, వాటి బరువు సుమారు 8 గ్రాములు. .వాటి విలువ సుమారు రూ2,50,వేలుసీజ్‌చెయ్యడమైనదనితెలిపారు , సదరు ముద్దాయి మరియు అతని అనుచరులతో కలిసి నంద్యాల చుట్టూ పక్కల గ్రామములలో రాత్రి సమయములలో దొంగతనములకు, దోపిడీలకు పాల్పడుతూ, వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు. వీరు గతంలో నంద్యాల జిల్లా లోని నంద్యాల తాలూకా,పాణ్యం,మహానంది,పాములపాడు మరియు బండి ఆత్మకూర్‌పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారు 11 దొంగతనం,2 దోపిడి కేసులలో మరియు గుంటూరు జిల్లాలో కూడా 2 దారి దోపిడి, ఒక గ్యాంగ్ రేప్ చేసినారని తెలిపారు , ఇతనితో పాటు గుంటూరు జిల్లాలో దారి దోపిడి, గ్యాంగ్ రేప్ చేసిన ఆకుల లింగమయ్య, దాసరి ఓబులేసు. దాసరి లింగమయ్య. ఇండ్ల రమణ లకు మేడికొండనురు పోలీసు స్టేషన్ పరిధిలో యావజ్జీవ శిక్ష పడిందన్నారు. ,ఈదలపాడు పోలీసు స్టేషన్ పరిధిలో రెండు కేసులలో ఒక్కొక్క కేసులో7 సంవత్సరముల శిక్ష పడింది,ఇతను ఎవరికి దొరకాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ సందర్భంగా కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల అడిషనల్ ఎస్పీ యగంధర్ బాబు నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషినీచిన పోలీస్ అధికారులను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించారు .

# జిల్లాలో మంగళవారం 15 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

కర్నూలు, డిసెంబర్ 30 :- జిల్లాలో మంగళవారం 15 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు...×ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని నెరుడుప్పల గ్రామము, నందవరం మండలంలోని పెద్ద కోటిలీకి గ్రామం, కౌతాళం మండలంలోని లింగాలదిన్నె గ్రామం, అగసల దీన్ని గ్రామము, మంత్రాలయం మండలంలోని నారాయణపురం గ్రామం,ఆదోని మండలంలోని కుప్పగల్లు గ్రామం, బెలేకల్, హోలగుంద మండలంలోని మూగమనుగొంది వెల్దుర్తి మండలం లోని బోగోలు గ్రామం, కర్నూలు రూరల్ లోని పంచలింగాల గ్రామం, పత్తికొండ రెవిన్యూ డివిజన్లోని పత్తికొండ మండలంలోని పుచ్చకాయలమడ గ్రామం, ఆలూరు మండలంలోని ఏ గోనేహాల్ గ్రామం, చిరుమాన్ దొడ్డి గ్రామం. మొత్తము 15 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు..

# సహకార సంఘం లో ఉన్న ప్రతి ఒక్కరైతు ఈకేవైసి తప్పనిసరి ఎంపీడీవో అంజనప్ప



నంబులపూలకుంట డిసెంబర్ 30 నంబులపూల కుంట మండలంలో 10 గ్రామ సచివాలయాల్లో ఉన్న సిబ్బంది సహకార సంఘంలోసభ్యులుగా ఉన్న రైతులందరికీ ఈకేవైసీ చేయించాలని సచివాలయ ిబ్బందికి ఇంచార్జ్ ఎంపిడిఓ అంజనప్ప తెలియజేశారు. సత్య సాయి జిల్లా కదిరి నియోజక వర్గం నంబుల పూలకుంట మండలం ధని యాని చెరువు గ్రామ సచివాలయాన్ని సోమవారం ఇన్చార్జ్ ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో అంజనప్ప సచివాలయంలో ఉన్న రైతులతో, సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంబులపూలకుంట మండలంలో సహకార సంఘంలో నమోదైన సభ్యులను గుర్తించి గ్రామాలకుసచివాలయ సిబ్బంది వెళ్లి రైతులకు ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పది గ్రామ సచివా లయంలో పరిధిలో ఉన్న 2350 మంది రైతులకు ఈ కేవైసీ, బయోమెట్రిక్ ఓటిపి ద్వారా వారి వివరాలను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులకు ప్రభుత్వ పరంగా లాభదాయకం చేకూరుతుందన్నారు. దీంతోపాటు సిబ్బం దికి పలు సూచనలు ఇచ్చారు.

# 6 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు మొత్తం 6958 అర్జీలు స్వీకరణ

కర్నూలు, డిసెంబర్ 30 :- జిల్లాలో సోమవారం 05.గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు... ఆదోని రెవెన్యూ డివిజన్ లోని ఆదోని మండలంలో జాలిమంచి గ్రామం 05 , పాండవగల్లు గ్రామం 04.×కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని కర్నూల్ అర్బన్ 02,ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ గ్రామం 33,కల్లూరు మండలంలోని రెమదూర్ గ్రామము 06, మొత్తము 05 గ్రామాలలో, మొత్తము 05 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 50 అర్జీలను అధికారులు స్వీకరించారు.. ఇందులో, ప్రభుత్వ అసైన్మెంట్ భూముల కు సంబంధించినవి.....14,రీ సర్వే కు సంబంధించినవి....,,03,మీసేవ గ్రీవెన్స్ కు సంబంధించినవి....,03,ఆర్ఓఆర్ కేసులకు సంబంధించినవి....06, ఇతరులు......20.మొత్తం 05 గ్రామాలకు కలిపి 50 అర్జీలు వచ్చాయి.రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది 730 అర్జీలు,9 వ తేది 227 అర్జీలు,10 వ తేది 709 అర్జీలు,11 వ తేది 724 అర్జీలు,12 వ తేది 704 అర్జీలు,13 వ తేది 449 అర్జీలు. 16 వ తేది196 అర్జీలు. 17 వ తేది 378 అర్జీలు,18 వ తేది 324 అర్జీలు,19 వ తేది 512 అర్జీలు,20 వ తేది 261 అర్జీలు,21వ తేది 372 అర్జీలు, 23 వ తేది 147 అర్జీలు,24 వ తేది 244 అర్జీలు,26 వ తేది 318 అర్జీలు,27 వ తేది 354 అర్జీలు, 28 వ తేది 259 అర్జీలు, 30 వ తేది 50 అర్జీలు,మొత్తం ఇప్పటి వరకు 6958 అర్జీలను అధికారులు స్వీకరించడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు..

తుగ్గలి మండలంలోని రామకొండ గ్రామ ప్రజలు సి. రామాంజి, జి.రాముడు, రామముని, తదితరులు మా గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ గుడి దగ్గర నుంచి ఎస్సీ స్మశాన వాటికకు వెళ్లే దారి దాదాపు 1500 మీటర్ల రహదారి. ఇది చాలా ఇరుకుగా ఉన్నది. కావున ఈ దారిని వెడల్పు చేయించి సీసీ రోడ్డు వేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు."ఆంధ్రప్రదేశ్ మాదారి కురువ, మాదాసి కురువ (మాల) సంక్షేమ సంఘం" ఫౌండర్ ప్రెసిడెంట్ డి. రంగన్న, ప్రెసిడెంట్ కె.ఎల్ .సోమలింగం, జనరల్ సెక్రెటరీ కె.శివలింగం ట్రెజరర్ కె.సి.మద్దిలేటయ్య, తదితరులు జిల్లాలో మాదారి కురువ, మాదాసి కురువ కుల గణన సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు."బేడ, బుడగ జంగం సంక్షేమ సంఘం" స్టేట్ ప్రెసిడెంట్ తిరుపతి మనోహర్, వైస్ ప్రెసిడెంట్ తాటికొండ కొండయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీశైల అంజి, మరియు సభ్యులు మా కులస్తులకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామ నివాసి ఎం. ఈరన్న నాకు గుడేకల్ గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 217 లో 15 సెంట్ల భూమి కలదు, ఈ భూమి నాకు 40 సంవత్సరముల నుండి అనుభవంలో ఉన్నది, కానీ నా భూమిని ఆన్లైన్ లో నమోదు చేయలేదు ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# పీజీఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు ఇబ్బంది లేకుండా వసతులు ఏర్పాటు చేయాలి

**వికలాంగుల కోసం ఏర్పాటు చేస్తున్న ర్యాంప్ లను త్వరితగతిన పూర్తి చేయాలి**

**కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, డిసెంబర్ 30:- అర్జీలు ఇచ్చేందుకు వచ్చే అర్జీదారులకు ఇబ్బంది లేకుండా వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఆర్ఓ ను ఆదేశించారు. .సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లో అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన వసతులు,అర్జీ కౌంటర్ లు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు.. అర్జీదారులు కూర్చునేందుకు మరిన్ని చైర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు..వికలాంగుల కొరకు ఏర్పాటు చేస్తున్న ర్యాంప్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు...రెవెన్యూ కు సంబంధించి వివిధ రకాలుగా అర్జీలు వస్తుంటాయని, వాటిని సంబంధిత సబ్జెక్టు, ఆప్షన్ ల కింద సక్రమంగా నమోదు చేయాలని ,ఆ మేరకు అవగాహన ను పెంచుకోవాలని కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్ లకు సూచించారు..అర్జీ దారులకు అన్న క్యాంటీన్ కో ఆర్డినేషన్ తో స్నాక్స్ ఏర్పాటుకుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు..

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190